**ఇ- సేవ(ఆంధ్రప్రదేశ్)**

2001, ఆగస్ట్ 25 నాడు ప్రవేశపెట్టిన ఎలక్ట్రానిక్ సేవ లేదా ఇ-సేవ అనేది నిజానికి 1999 లో జంటనగరాలైన హైదరాబాద్, సికిందరాబాద్ లలో ప్రవేశపెట్టిన ట్విన్స్ ప్రాజెక్టుకు రూపాంతరం. ప్రస్తుతం హైదరాబాద్, సికిందరాబాద్ జంటనగరాలలో32 ఇ-సేవా కేంద్రాలు ప్రతిరోజు ఉదయం 8 గంటలనించి రాత్రి 8 గంటలదాకా పనిచేస్తున్నాయి. శెలవు దినాల్లో ఉదయం 9.30 గంటలనించి మధ్యాహ్నం 3.30 గంటలదాకా పనిచేస్తున్నాయి. ప్రజలు వారి నెలవారీ బిల్లులు చెల్లించవచ్చు, వ్యాపార లైసెన్సులు పొందవచ్చు. అంతేకాదు. ఈ సేవా కేంద్రాల్లో వివిధ ప్రభుత్వ లావాదేవీలు చేసుకోవచ్చు. ఆరంభించిన మొదట్లో ప్రజలనుంచి తక్కువ స్పందన వచ్చినా నెమ్మదిగా ప్రజలకు నమ్మకం ఏర్పడింది. ఆరంభలో (ఆగస్ట్ 2001)లో కేవలం 43 లక్షల రూపాయల వ్యాపరమే జరిగినా, అది నెమ్మదిగా 2000 కోట్ల రూపాయల వ్యాపారాన్ని (ఫిబ్రవరి2003) చూసింది. ప్రభుత్వం నెమ్మదిగా రాష్ట్రంలొని పశ్చిమగోదావరి జిల్లాలొని గ్రామీణ ప్రాంతాలతో సహా వివిధ ప్రాంతాలకు, ఇ-సేవను విస్తరించింది. భూమి ధృవీకరణ ప్రతాలు, ఆన్ లైన్ గాఋండి ధరలు తెలుసుకోవడం, టెలి-వ్యవసాయం, స్వశక్తి బృందాలకు ఏకీకృత అకౌంట్ల నిర్వహణ వంటి సమీకృత సేవలను అందుబాటులోకి తేవడం జరిగింది.

మరిన్ని వివరాలకు : 1. http://www.esevaonline.com/ , 2. http://www.westgodavari.org/

**ఇ-పంచాయితి : రామచంద్రాపురం (ఆంధ్రప్రదేశ్)**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇ-పంచాయితి ప్రాజెక్టును - www.ekpanch.ap.nic.in/ 2002 సంవత్సరంలో ఆరంభించింది. ప్రజా సంబంధసేవలన్నింటినీ, ప్రభుత్వ - ప్రభుత్వ పనులను పూర్తిస్థాయిలో కంప్యూటరీకరించడమే దీని లక్ష్యం.

ఇ-పంచాయితి అనేది పంచాయితీలోని వివిధ సేవలను గ్రామస్థాయిలో ఒక సమగ్రమైన రీతిలో కంప్యూటరీకరించి వివిధ సమాచార వ్యవస్థల సమస్యలను పరిష్కరించడానికై రూపొందించిన సాఫ్టువేర్. దీనివల్ల ప్రజలకు, ఎన్నికైన ప్రభుత్వ ప్రతినిధులకు, గ్రామ పంచాయితీలకు, తదితర గ్రామాధికారులకు, జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులకు, ప్రణాళికా రచనలు చేసేవారికి లబ్ది చేకూరుతుంది. ఈ ప్రాజెక్టు ద్వారా పంచాయితీల నిర్వహణలో జనన, మరణ ధృవపత్రాలు, ఇంటి పన్ను మదింపు, వసూళ్లు, వ్యాపార లైసెన్సులు, ముదుసలివారికిచ్చే పింఛనులు, పనుల పర్యవేక్షణ, ఆర్థిక లావాదేవీలు తదితర సమాచార నిర్వహణా వ్యవస్థ వంటి సేవలను అందించడం జరుగుతుంది.

ఈ ప్రాజెక్ట్ కింద పంచాయితీని కంప్యూటరీకరించి వెబ్ మీద వాడుకొనేలా చేయడం జరిగింది. ఇంటర్ నెట్ ప్తైజనన, మరణ ధృవపత్రాలు, ఇంటి పన్ను మదింపు, వసూళ్లు, వ్యాపార లైసెన్సులు, వృద్ధాప్య పింఛనులు, పనుల పర్యవేక్షణ, ఆర్థిక లావాదేవీలు తదితర సమాచార నిర్వహణా వ్యవస్థ వంటి సేవలను అందించడం జరుగుతోంది. వీటితోబాటు మార్కెట్ ధరలు, వ్యవసాయ విస్తరణా సలహాలు గ్రామస్థులకు అందివ్వడం జరుగుతోంది. ఈ ప్రాజెక్టును పశ్చిమ గోదావరిజిల్లాలోని దెందులూరు, పెద్దపాడులలో, అనంతపురం గ్రామీణ పంచాయితీలలో కూడా అమలుచేయడం జరుగుతోంది.

రామచంద్రాపురం ఇ-పంచాయితి గురించి మరిన్ని విశేషాలు తెలుసుకోవడానికి http://rural.nic.in/panchayatIT/e-panchayat.htm పై క్లిక్ చేయండి.

ఆధారం : http://www.ict4rd.net.in/projects.aspx?cat_id=5

**వాయిస్(ఆంధ్రప్రదేశ్)**

విజయవాడ ఆన్ లైన్ ఇన్ ఫర్మేషన్ సెంటర్

వాయిస్ అనేది 1998 లో విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ లో కంప్యూటర్ సౌకర్యాలు అందించడం, తద్వారా వివిధ జన సమర్ధ ప్రదేశాలలో ప్రజల సౌలభ్యం కోసం సమాచార కియోస్క్ లనుఏర్పాటుచేయడం కోసం రూపకల్పన చేయడం జరిగింది. వాయిస్ అనేది భవన నిర్మాణ అనుమతులు, జనన మరణ ధృవ పత్రాలు ఇవ్వడం వంటి మునిసిపల్ సేవలను విజయవాడ ప్రజలకు అందిస్తుంది. ఇది ఆస్తిపన్ను, నీటి పన్ను, మురుగునీటి పన్ను వంటివాటిని వసూలుచేయడానికీ ఉపకరిస్తుంది. వాయిస్ వ్యవస్థలో 5 కియోస్క్ లుప్రజలకు చేరువలో ఉంటాయి. వాటిని విస్తృత వైశాల్య నెట్ వర్క్ లద్వారామునిసిపల్ ఆఫీసులని కలపడం జరిగింది. దీనివల్ల అవినీతి తగ్గడమే కాకుండా ప్రజలకు సౌకర్యంగా ఉంది. పైగా మునిసిపాలిటీకి ఆదాయం మెరుగైంది. మరింత సమాచారానికి http://www.ourvmc.org/ పై క్లిక్ చేయండి.

ఆధారం : http://www.ict4rd.net.in/projects.aspx?cat_id=5

## సౌకర్యం(ఆంధ్రప్రదేశ్)

సౌకర్యం అనె ప్రాజెక్ట్ 2000 సంవత్సరంలో విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ లోపౌరసేవలను ఆన్ లైన్ గాఅందించడం కోసం ఆరంభించారు ఇది అన్ని పౌరసేవలను అంటే అన్ లైన్చెల్లింపులనించి ఫిర్యాదుల నమోదు లేదా భవన నిర్మాణ అనుమతులకోసం అర్జీ పెట్టుకోవడం వంటి అనేక పనులు ఎక్కడికీ వెళ్లనవసరంలేకుండా చేసుకోడానికై ఏర్పాటైంది. ఆసుపత్రులు జనన, మరణ సమాచారాన్ని ఆన్ లైన్ గాఅందించి ప్రజలకు సర్టిఫికేట్లు వెంటనే పొందడానికి ఏర్పాటు చేశారు. బ్యాంకులు, పోస్ట్ ఆఫీస్ లద్వారాఆస్తిపన్ను, నీటిపన్ను, వ్యాపార లైసెన్సులు, ప్రకటన పన్ను, లీజు అద్దెవంటివి చెల్లించే వెసులుబాటు కల్పించారు. మరింత సమాచారానికి http://www.visakhapatnammunicipalcorporation.org/ పై క్లిక్ చేయండి.

ఆధారం : http://www.ict4rd.net.in/projects.aspx?cat_id=5

## భూభారతి(నిజామాబాద్, ఆంధ్రప్రదేశ్)

ది ఇంటిగ్రేటెడ్ ల్యాండ్ ఇన్ ఫర్మేషన్ స్టిమ్(ఐఎల్ ఐఎస్) అనేది రెవిన్యూ, సర్వే, సెటిల్ మెంట్& భూరికార్డులు, రిజిస్ట్రేషన్ శాఖల మధ్య చాలా సమగ్రమైన సంబంధాన్ని ఏర్పరచడమేకాక భూ నిర్వహణలో రాష్ట్రంలోని స్థానిక సంస్థలకు సైతం సాయపడుతుంది. ఆస్తులకు సంబంధించిన సమాచారాన్ని సేకరించడం, దాయడం, పరిశీలించడం. నిర్వహించడం, విశ్లేషించడం, దాని ప్రయోజనం, స్వంతదారు వివరాలు వంటి సమాచారాన్ని ప్రజలకు అందజేయడం ఐఎల్ ఐఎస్ చేస్తుంది. విలువల ఆధారిత సేవలద్వారా ప్రజలకు ఏకీకృత సంబంధంతో వివిధ సేవలను అందిస్తుంది. ఇది మామూలుగా చేతితో నిర్వహించే పనులన్నిటినీ డిజిటల్ వ్యవస్థద్వారా అందుబాటులోకి తెచ్చి, దానికి గ్రామీణ భౌగోళిక నియంత్రణా నెట్ వర్క్ద్వారా, జాతీయ ఫ్రేంవర్క్ నిక్రమపరిచి సమాచార వ్యవస్థ(జిఐఎస్)ను ఏర్పాటు చేస్తున్నది. ఇది భూరికార్డులు, రెవిన్యూ, సర్వే & భూరికార్డులు, రెవిన్యూ, స్టాంపులు & రిజిస్ట్రేషన్ రిజిస్ట్రేషన్ శాఖలు ఇందులో ఉన్నాయి. ప్రస్తుత విషయంలో ఆదాయం పెంచడం అనే విషయాన్ని పక్కనబెట్టి, భూ నిర్వహణ, సమాచారం అనేవి ప్రాధాన్యతను సంతరించుకొని సాంఘిక-ఆర్థిక అభివృద్ధికి సాధనంగా మారింది. ఇది ఈ కింది వారికోసం ఉద్దేశించింది:

అ. పౌరులు - టైటిలు, సరిహద్దులను తెలపడం

ఆ. ప్రభుత్వం - అభివృద్ధి ప్రణాళికలు, పర్యావరణ ప్రణాళికలు, పరిశ్రమల విస్తరణ, పన్నులు

ఇ. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు - అప్పులు, బీమా

ఈ. పరిశ్రమలు, సంస్థలు

ఈ భూ సమాచార వ్యవస్థ(ఎల్ ఐఎమ్) వల్ల లాభాలు, మొత్తం సమాజంపైనే చక్కని ప్రభావాన్ని చూపింది. అంటే, సాంఘిక స్థిరత్వం, నిలదొక్కుకొని అభివృద్ధి చెందడం, ఆర్థిక అభివృద్ధి - అనే అంశాలకు ప్రాధాన్యతనివ్వడం జరిగింది. భూమి వాడుకా ప్రణాళిక, పర్యావరణ ప్రణాళిక, పరిశ్రమల ప్రణాళికలనించి నిజ ఆస్తుల బదిలీ, వాటిని కుదువపెట్టడం, బీమాచేెయడం -వంటి అనేక అవసరాలకై ఉద్దేశించారు. ప్రభుత్వం, పరిశ్రమలూ మాత్రమే కాక బ్యాంకులు, రియల్ ఎస్టేట్ బ్రోకర్లు, బీమా సంస్థలు కూడా దీనివల్ల చాలా లబ్దిని పొందుతున్నారు.

అతి ముఖ్యమైన, అంశం ఏమిటంటే, ఆవరణ వ్యవస్థపై ప్రభుత్వం కేంద్రీకరించడం. ఎందుకంటే, ఆవరణంలోని భూవనరులని దోచుకోవడం, దానివల్ల వ్యవస్థపై ప్రభావం - ఈ అంశఆలన్నీ ఆందోళన కలిగించేలా ఉన్నాయి. ాపస్తుతం ఆ సమస్యలన్నిటిని అధ్యయనం చేసి తగిన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం ఈ భూ సమాచార వ్యవస్థని వినియోగిస్తోంది.

భూభారతిపై మరింత సమాచారానికి http://www.nisg.org/projects/project_ilis/index.htm పై క్లిక్ చేయండి.

## రాజీవ్ ఇంటర్నెట్ విలేజి కార్యక్రమం(ఆంధ్రప్రదేశ్)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "రాజీవ్ ఇంటర్నెట్ విలేజి కార్యక్రమం" అనే పథకాన్ని ఇటీవల ఆరంభించింది. దీనిద్వారా గ్రామీణ ప్రజలకు సత్వరంగా, సమర్థవంతంగా, తక్కువ ఖర్చుతో, ఎలాటి బాదరబందీ లేకుండా అన్ని రకాల ప్రభుత్వ సేవలను అందించడమే ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రంలో మొత్తం మీద 8618 గ్రామాల్లో ఈ రాజీవ్ ఇంటర్నెట్ కేంద్రాలను ఆరంభించారు.

గ్రామాల్లో ఈ రాజీవ్ ఇంటర్నెట్ కేంద్రాలను ఆరంభించడంవల్ల వచ్చే లాభాలివి :

- వ్యవసాయం, విద్య, ఆరోగ్యంవంటి అంశాలపై సులభంగా సమాచారాన్ని పొందడం.
- మార్కెట్ ధరలు, పంటల తీరు, వాతావరణ అంచనాలు, వ్యవసాయ విస్తరణ వంటి అంశాలపై సమాచారాన్ని పొందడం.
- విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారకాలు వంటి మొదలైన ముడిసరకులు పొందడం
- వ్యవసాయ మార్కెటింగ్ ఉత్పత్తులకు మేలైన ధరలు తెచ్చుకోవడం.
- పరీక్షా ఫలితాలు, ఇలెర్నింగ్
- ఆరోగ్య విస్తరణ, వ్యాధి నిరోధకాలు వేయించడం, టెలి మెడిసన్ వగైరా
- అన్ని రకాల ఫారంలు, భూరికార్డులు, అప్లికేషన్ ఫారంలు, సర్టిఫికేట్లు వగైరాలను పొందడం.
- **విద్యుత్, టెలిఫోన్ వంటి** బిల్లుల వసూలు చేయడం.
- బీమా, ఇకామర్స్ వంటి ప్రవేటు సేవలు పొందడం.
- "రాజీవ్ పల్లెబాట" అప్లికేషన్ లస్థితి సమాచారాన్ని పొందడం.
- ఒక కుటుంబంలో కనీసం ఒకవ్యక్తికి కంప్యూటర్ అక్షరాస్యతని కల్పించడం..

ప్రస్తుతం 1148 గ్రామీణ సేవలందించే డెలివరీ పాయింట్లను(ఆర్.్ ఎస్ డిపి 2003 సంవత్సరంలోనే ఒక కార్యక్రమంగా ఆరంభించారు. ఇవి మండలస్థాయిలో, గ్రామస్థాయిలో పనిచేస్తున్నాయి. ఏపి ఆన్ లైన్ అన్నప్రభుత్వ పోర్టల్ ద్వారా కింది సేవలను అందిస్తున్నాయి :

- **విద్యుత్** బిల్లుల వసూలు చేయడం .
- వ్యవసాయ సమాచారాన్ని ఐకిసాన్ పోర్టల్ ద్వారా పొందడం.
- కంప్యూటర్ విద్య.
- బిఎస్ ఎన్ ఎల్టెలిఫోన్ బిల్లుల వసూలు.
- వివిధ ప్రభు త్వ ఫారాలు, సమాచారం, సర్టిపికేట్లు పొందే వీలు.
- వ్యవసాయ మార్కెట్ ధరలు మార్కెట్ శాఖలో, అగ్ మార్క్ నెట్ద్వారా తెల్సుకోవడం.
- హెచ్ ఎల్ ఎల్యొక్క ఐశక్తి సమాచార వ్యవస్థ
- భారత్ మాట్రిమోని పెళ్లి సంబంధాల సేవలు
- పరీక్షా ఫలితాలు, మార్క్ షీట్లముద్రణ.
- రెవిన్యూ రికార్డుల వితరణ వ్యవస్థ.

ఈ రాజీవ్ ఇంటర్నెట్ కేంద్రాల ద్వారా కింది సేవలను గ్రామీణ ప్రజలకు అదనంగా అందించడం జరుగుతోంది :

**జి2 సి సేవలు:**

- ఆస్తి పన్ను చెల్లింపులు.
- జనన, మరణాల నమోదు, సర్టిఫికేట్ల జారీ.
- వ్యాపార లైసెన్సుల జారీ, పునరుద్దరణ, అప్లికేషన్ల అమ్మకం.
- ఆర్ టిసిటికెట్ల అమ్మకం , రిజర్వేషన్ .
- పన్ను చెల్లింపుల రిటర్న్ లనుఫైల్ చేయడం, పన్ను చెల్లింపులు.
- నాన్ జుడీషియల్ స్టాంప్ పేపర్ల అమ్మకం.
- రవాణా శాఖ సంబంధిత సేవలు.
- పాస్ పోర్ట్అప్లికేషన్ల అమ్మకం.
- రైల్వే రిజర్వేషన్.
- వివిధ యాత్రాస్థలాలలో కాటేజీల రిజర్వేషన్, దర్శనం టికెట్లు.

**బి2 సి సేవలు:**

- రిలయన్స్, ఐడియా సెల్యులార్, ఏర్ టెల్ఫోన్ బిల్లుల చెల్లింపులు, కొత్త కనెక్షన్ల అప్లికేషన్లు.
- వెస్టర్న్ యూనియన్ ద్వారా డబ్బు బదిలీ సౌకర్యం.
- ఇంటర్నెట్ సేవాఉత్పత్తుల అమ్మకం.
- కొరియర్ సేవలు.
- టూరిజం ఆపరేటర్ల కోసం టికెట్ల అమ్మకాలు.
- ఆన్ లైన్ పెళ్లిసంబంధాల రిజిస్ట్రేషన్స్.

రాజీవ్ ఇంటర్నెట్  విలేజిగురించి మరింత సమాచారానికి

http://www.aponline.gov.in/Quick%20Links/events/RIV%20Launch/RaJiv.htm  పై క్లిక్ చేయండి.